విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సీపీఐ డివిజన్ కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా గుజ్జా మోహన్ రావు, వాసం రాము

విశాలాంధ్ర - ఎటపాక : సీపీఐ డివిజన్ కార్యదర్శిగా గుజ్జా మోహన్ రావు, సహాయ కార్యదర్శిగా వాసం రాము నియమితుల య్యారు. శుక్రవారం కూనవరం మండలం లోని డివిజన్ సీపీఐ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి హాజరై నారు వారి సమక్షంలో డివిజన్ కార్య వర్గం నిర్వహించారు. కూనవరం మండలానికి చెందిన గుజ్జా మోహన్‌రావుని డివిజన్ కార్యదర్శిగా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన వాసం రాముని సహాయ కార్యదర్శిగా నియమించారు. ఎన్నికైనా కార్యవర్గనికి పార్టీ నాయుకులు హర్షం తెలిపారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91 వ వార్డు బాజీ జంక్షన్ రామా లయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు జాకెట్లు, గ్లౌజులను జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, జోన్-8 కమిషనర్ మల్లయ్య నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి జీవీఎంసీ ముం దుంటుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, చుక్క పైడిరాజు రెడ్డి, భాస్కర్ రావు, దే రెడ్ల సత్యనారాయణ రెడ్డి, దానియేలు, నీళ్ళేశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సీతారాం, కొండబాబు, చిరంజీవులు, ఎస్ ఎస్ కె వి రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్లు సన్యాసిరావు, గోపి, 472 సెక్రటరీ సుందర్, కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ సూపర్వైజర్లు, ఆర్‌పిలు నీరజ, జ్యోతి, సుబ్బలక్ష్మి, వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సి వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

విశాలాంధ్ర - యలమంచిలి : ఉత్తరాంధ్ర జిల్లాల శాసన మండలి పట్టభద్రుల వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండల వైఎస్‌ఆర్సీపీ కీలక నేతలు పిలుపునిచ్చారు. యలమంచిలి మండలం, పట్టణంలో ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు ఆదేశాల మేరకు శనివారం నాడు ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొరలు పెద్దపల్లి గ్రామంలో పట్టభద్రులకు కరపత్రాలను అందజేసి, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి13న జరగబోవు పట్టభద్రుల ఎన్నికలలో మనప్రాంతం నుంచి అత్యధిక మెజార్టీ కట్టబెట్టాలని కోరారు. ప్రతీ గ్రామంలో నమోదైన పట్టభద్రులు ప్రతీఒక్కరినీ వారి ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా కలుసుకొని కరపత్రాలనుఅందచేసి మొదటి (1) ప్రాధాన్యత ఓటు మన అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - సింహాచలం : విశాఖపట్నం జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశ ప్రకటన, సమాచారం ను విశాఖపట్నం జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ డి.సత్యారావు విడుదల చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశాఖపట్నం జిల్లా సింహాచలం, పెద్ద నరవ బిసి బాలుర మరియు అన్నవరం (అమృతపురం) బిసి బాలికల పాఠశాలలో 2023 - 24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం స్టేట్ సిలబస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఈ బీసీ అభ్యర్థుల నుంచి ప్రవేశానికి దరఖాస్తులు కోరడమైనదిని విశాఖపట్నం జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ తెలిపారు.సింహాచలం (బాలురు) - 160 సీట్లు, పెద్ద నరవ (బాలురు) - 40 సీట్లు, అన్నవరం (అమృతపురం) (బాలికలు)- 40 సీట్లు ఉన్నాయి. మరిన్ని వివాలకోసం వివరములకు ఈ క్రింది వెబ్ సైట్ %https://mjpapbcwreis.apcfss.in% చూడగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 8074856063, 9299350624.

సాగులో ఉన్న ఆదివాసీల వివరాలు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలి

కొత్తవీధి కొండు ఆదివాసీ గ్రామానికి ఎస్టీ కమీషన్ రావాలి
భారత కమ్యూనిస్ట్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కోనాం పంచాయతీ శివారు కొత్తవీధి గ్రామంలో సుమారు 70 ఏళ్లుగా సాగు హక్కు అనుభవంలో గల కోందు ఆదివాసీ గిరిజనుల వివరాలు తక్షణమే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి అని భారత కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేస్తోంది. రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి గిరిజనులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న భూ రాబందులు, అందుకు సహకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగంపై బహిరంగ విచారణ చేపట్టేందుకు బాధిత గిరిజనుల పక్షాన సీపీఐ నిలిచింది. సీపీఐ అనకాపల్లి జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ నేతృత్వంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ శనివారం కోనాం శివారు గుంటి ఆవాస గ్రామం నుండి సుమారు 3 కిలోమీటర్లు పైగా కాలిబాటలో నడిచి వెళ్లి కొత్తవీధి గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. దీనిపై సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి బాలేపల్లి మాట్లాడుతూ కొత్తవీదిలో తొమ్మిది ఆదివాసీ ఆవాసాలు వుండగా 11 కుటుంభాలు జీవిస్తున్నాయి అన్నారు. దీనిపై ఆదివాసీల నుండి సేకరించిన సమాచారం మేరకు రెవెన్యూ సర్వే నెంబర్ 289-1/ఏ లో ఈ ఆవాస గ్రామం వుండగా, 37 ఎకరాల్లో కొత్త వీధికి చెందిన 9 కు టుంభాలు, గుంటి గ్రామానికి చెందిన ఏడు కుటుంభాలు 70 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆయా భూముల్లో జీడి మామిడి, టేకు సాగు చేస్తున్నారు అని తమ స్వీయ సందర్శనలో తేలిందన్నారు. 65 సెంట్లలో వున్న కొత్తవీధి గ్రామంలో విద్యుత్తు మీటర్లు, మిని వాటర్ ట్యాంక్ ఉన్నాయన్నారు. ఈ గ్రామంలో నివసించే సుమారు 70 ఏళ్లు పైబడిన వంతాల బాలరాజు, కోట పెద్ద దేముడులు మాట్లాడుతూ తమ తాత తండ్రుల నాటి నుండి ఇక్కడ సాగు చేసుకుంటూ కుటుంభాలతో జీవిస్తున్నాం అని, రెవెన్యూ రికార్డ్ ల్లో నమోదు చేయాల్సింది గా చీడికాడ తహశీల్దారు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం అని, తమ గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని అన్నారు. ఇప్పటికీ వీరు ఇరువురు సుమారు ఆరు ఎకరాల్లో జీడి మామిడి, టేకు, జీలుగు చెట్లను పెంచి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇక్కడి భూముల పై కన్నేసిన భూ రాబందులు రెవెన్యూ అధికారుల సహకారంతో ఉన్న ఫళంగా తమ భూములను ఖాళీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏ.పి.ఎస్టీ కమీషన్ గ్రామానికి రావాలని, కలెక్టర్ స్థాయి అధికారులతో ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, ఆదివాసీలకు సాగు హక్కులు కల్పిస్తూ అధికారికంగా రెవెన్యూ రికార్డుల్లో వారి వివరాలు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు అన్యాయం తలపెడితే సహించేది లేదని, భారీ స్థాయి లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, వి.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల సదస్సు కాదు వైసీపీ కార్యకర్తల సమావేశం : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి : జగన్ రెడ్డి ప్రభుత్వం విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ వైసీపీ కార్యకర్తల సమావేశంలా నిర్వహించి రాష్ట్రం పరువు తీసారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శలు చేశారు. పారిశ్రామికవేత్తలు నివ్వెరి పోయేలా వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు భోజనాల కోసం గందరగోళం సృష్టించి ఇన్వెస్టర్స్ కు భోజనాలు లేకుండా చేసిన ఘనత వైసిపికి దక్కుతుందని నాగ జగదీష్ అన్నారు. పారిశ్రామికవేత్తలకు కేటాయించిన సీట్లలో వైసీపీ నేతలు కార్పొరేషన్ చైర్మన్ ఐ ప్యాక్ ప్రతినిధులు సదస్సులో వారికి అక్కడ ఏం పని...? ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా మరోసారి ప్రజలను నమ్మించడానికి నిరుద్యోగ యువతీ యువకులను ఆకర్షించడానికి ఇదొక ప్రయత్నంగా కనబడుతుందని పరిశ్రమలు పెట్టుబడులపై మూడున్నర ఏళ్ళ మౌనం వహించి తెలుగుదేశం పార్టీ హయాంలో కుదిరిన ఒప్పందాలను వచ్చిన పెట్టుబడులను తరిమేసి ఇప్పుడు లక్షల కోట్లు ఎం ఓ యు లు కుదిరాయని చెప్పడం అబద్ధాలు అతిశయోక్తులు జోడించి అధికారిక ప్రకటన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆర్భాటం చేశారని ఆరోపించారు. విశాఖ సదస్సుల 13 లక్షల కోట్లు ఎంఓయు లు పరిశీలించినట్లయితే విద్యుత్ రంగంలో పెట్టుబడిలు 8.50 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వ ప్రకటనలో అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఎన్టిపిసి 2.35 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామని 77 వేల ఉద్యోగాలు వస్తాయని ప్రకటన విడ్డూరంగా ఉందని ఎన్‌టిపిసి రాష్ట్రంలో ఇప్పటిదాకా 20వేల కోట్లు పెట్టుబడులు పెట్టేయని ఆ సంస్థలో 20,000 మంది ఉద్యోగాలు చేస్తున్నారని దీని వెనక కావాలని ఆ సంస్థ చేత ప్రకటన చేసినట్లుగా ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్, టి ఎన్ టి యు సి కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు ,వాణిజ్య విభాగ కార్యదర్శి సాలాపు నాయుడు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాతవరం మండలంలో సామాజిక తనిఖీలు ప్రారంభం

ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలంలో సామాజిక తనిఖీలు ప్రారంభించడం జరిగిందని ఎంపీడీఓ యాద గిరీశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఖర్చు చేసిన నిధులకు సామాజిక తనిఖీ 15వ రౌండ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ ఆర్పీ, డిఆర్పీల ఆధ్వర్యంలో శనివారం నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం సభ్యులు పర్యటిస్తారన్నారు. 2021 ఏప్రిల్ నుంచి గత ఏడాది గత ఏడాది మార్చి 31వరకు మండలంలో ఖర్చు చేసిన రూ.18 కోట్ల ఉపాధి పనులకు సోషల్ ఆడిట్ చేస్తారన్నారు. 15 రోజుల పాటు క్షేత్ర స్థాయి పరిశీలించి లోపాలను ప్రజావేదికలో బహిర్గతం చేస్తారని ఆయన తెలిపారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర - కోటవురట్ల : సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీ అన్నారు. శనివారం ఎంపీడీవో చంద్రశేఖర్ తో కలిసి ఆమె పాములవాక సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ లబ్ధిదారులంతా జగనన్న కాలనీ నిర్మాణ పాలనను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ సిబ్బంది గృహ నిర్మాణాల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, పాములవాక ఉపసర్పంచ్ కిలాడి శ్రీనివాసరావు, సచివాలయం, హౌసింగ్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల సమ్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాకలో ఉన్న చిన్న చిన్న (బడ్జెట్) ప్రైవేట్ పాటశాలలు ఎదుర్కుంటున్న సమస్యలపై పరిష్కారం చూపాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణకు వినతి పత్రం అందించిన గాజువాక ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (జిప్సా) ప్రతినిధులు, ఈ సందర్భంగా జిప్సా అధ్యక్షుడు పి.భాస్కరరావు మాట్లాడుతూ మా వినతులకు మంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రధానంగా పాఠశాలల గుర్తింపు 5సం.లకు పొడిగిస్తామని, ఎల్కేజీ, యుకేజి లకు డీయీవోల ద్వారా అనుమతులు మంజూరు చేయిస్తామని, టెక్స్ట్ బుక్స్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందజేస్తామని స్పష్టమైన హామీ యిచ్చారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిప్సా అధ్యక్షుడు పి.భాస్కరరావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, మురళీ సుందర్, అప్సా జిల్లా అధ్యక్షుడు సోమ శేఖర్, రామ కృష్ణ, శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్. జనార్ధన,ఐ. గణపతి రావు తదితరులు ఉన్నారు.

పంచాయతీ స్థలాలు అమ్మకంపై విచారణ

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలో వేసిన లేఅవుట్‌లలో పంచాయతీకి కేటాయించిన కమ్యూనిటీ స్థలాలు అమ్మకంపై ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖర్ శనివారం విచారణ నిర్వహించారు. పంచాయతీ స్థలాలు అమ్మకంపై ఉపసర్పంచ్ భర్త జగతా శ్రీనుతోపాటు కొంతమంది వార్డుసభ్యులు, దళిత నాయ కులు ఇటీవల పట్టణంలోని 201/3ఎ సర్వే నెంబరులో 360 గజాల కమ్యూనిటీ స్థలం అమ్మకంపై ఆరా తీసి, లేఅవుట్ వేసిన వ్యక్తిని నిలదీశారు. ఈమేరకు విశాలాంధ్రలో ఈనెల 1వ తేదీన పంచాయతీ స్థలాలు అమ్మకంపై ఆగ్రహం అనే వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రవిసుభాష్, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి విచారణ చేయాలని నర్సీపట్నం డీఎల్‌పీఓ మూర్తిని ఆదేశించారు. డీఎల్‌పీఓ మూర్తి ఆదేశాల మేరకు ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖర్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జె.చంద్రశేఖర్‌ను పంచాయతీకి కేటాయించిన స్థలాల గురించి విచారణ నిర్వహించారు. అమ్మకం జరిగిన లేఅవుట్‌లోని పంచాయతీ స్థలానికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని ఈఓపీఆర్‌డి చంద్రశేఖర్ తెలిపారు.

సీతంరాజుకు మద్దతుగా కార్పోరేటర్ ముమ్మన ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం ఏరియా హౌసింగ్ బోర్డు కోలనీ, న్యూ హౌసింగ్ బోర్డు కోలనీ,జీవీ కోలనీ,మరిడిమాంబ కోలనీ, గాయత్రి నగర్,ప్రాంతాలలో వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా స్థానిక కార్పోరేటర్ ముమ్మన దేముడు ముమ్మర ప్రచారం సాగించారు. శనివారం ఆయా ప్రాంతాల్లోప్రతి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే అందుబాటులో లేని ఓటర్లకు ముమ్మన స్వయంగా ఫోన్ చేసి సీతంరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోరాడ చందు యాదవ్,జొన్నాడ సాయికృష్ణ, అంగటి సూరిబాబు,502 సచివాలయం కన్వీనర్లు గోకివాడ బుజ్జి,విజయేంద్ర కృష్ణ, యలమంచిలి శ్రీను, రమణమూర్తి, వెంకటరావు, సత్యనారాయణ, సతీష్, రామారావు, బొద్దు దేముడుబాబు,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, దలాయి శ్రీను,తదితరులు పాల్గొన్నారు

వైకాపా నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

టీడీపీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రావు ఓటర్లకు పిలుపు

విశాలాంధ్ర - చింతపల్లి : ఉద్యోగులు ఉపాధ్యాయులు, ఉత్తరాంధ్ర నిరుద్యోగ పట్టబద్రులారా వైకాపా నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు అన్నారు. ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని భారతీయ విజ్ఞాన భారతి పాఠశాలలో పట్టభద్రులను కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పట్టభద్రుల ఓటర్లు పాల్గొన్నారు.

రెండో రోజు రూ.1.17 లక్షల కోట్ల విలువైన 260 ఎంఓయూలపై సంతకాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఏపీలో పెట్టుబడుల ఆకర్షణ లో భాగంగా విశాఖలో రెండో రోజు గ్లోబల్ ఇన్వెస్టర్ సమిట్ లో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. రూ.1.15 లక్షల కోట్ల విలువైన 248 ఒప్పందాలు జరిగినట్లు అధికారులు తెలియజేశారు.రిలయన్స్ 50 వేల కోట్లు, హెచ్పీసీఎల్ ఎనర్జీ 14,320 కోట్లు, టీవీఎస్ ఐ ఎల్ పీ 1,500 కోట్లు, ఎకో స్టీల్ రూ.894 కోట్లు వచ్చాయి.రెండో

రోజు రూ. 1.17 లక్షల కోట్ల విలువైన 260 ఎంఓయూలపై సంతకాలు..

విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో రెండో రోజు పలు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సదస్సులో భాగంగా రెండో రోజైన శనివారం విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో పలు నూతన పారిశ్రామిక యూనిట్లను ప్రారంభించి అనంతరం ఆయన ప్రసంగించారు. గత మూడున్నరేళ్లలో ఆర్థికంగా రాష్ట్రం ముందడుగు వేస్తోంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. కోవిడ్ కష్టాలను కూడా అధిగమించాం. కరోనా సమయంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అండగా నిలిచాయి. ఇప్పుడు కీలక సమయంలో జీఐఎస్ నిర్వహించాం. పారదర్శక పాలనతో విజయాలు సాధిస్తున్నాం. జీఐఎస్ ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ. 13 లక్షల 5 వేల 663 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దాదాపు 6 లక్షల 3 వేల 223 మందికి ఉపాధి అవకాశాలు దక్కినట్లయ్యింది. మొత్తం పెట్టుబడుల్లో 8 లక్షల 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు కేవలం ఎనర్జీ రంగంలో వచ్చాయి. గ్రీన్ ఎనర్జీతో భారత దేశ లక్ష్యాలను చేరుకోవడంలో ఈ ప్రయాణం కీలకం. పర్యాటక రంగంలో 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి", అని ముఖ్యమంత్రి జగన అన్నారు.

రెండో రోజు రూ 1.17 లక్షల కోట్ల విలువైన 260 ఎంఓయూలపై సంతకాలు అయినట్టు ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. వ్యవసాయ శాఖలో రూ. 1160 కోట్ల విలువైన 15 అవగాహన ఒప్పందాలను జరిగాయి. రాష్ట్రంలో 3750 మందికి ఉపాధి కల్పించే రూ. 1020 కోట్ల విలువైన 8 అవగాహన ఒప్పందాలపై పశు సంవర్థక శాఖ సంతకాలు చేసింది. రాష్ట్రంలో అత్యధికంగా 30,000 మందికి పైగా ఉపాధిని కల్పించే రూ. 22,096 కోట్ల విలువైన 117 అవగాహన ఒప్పందాలు , పర్యాటక రంగంలో సంతకాలు చేయబడ్డాయి. ఇంధన శాఖ లో రూ. 8,84,823 కోట్ల విలువైన 40 అవగాహన ఒప్పందాలను చూసింది, దీని ద్వారా రాష్ట్ర ప్రజలకు దాదాపు 2 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : ఎమ్మెల్యే గణబాబు

విశాలాంధ్ర - మల్కాపురం : విశాఖ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే గణబాబు శనివారం హిందుస్థాన్ షిప్ యార్డ్ గేటు వద్ద ఎంప్లాయిస్‌ని కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేయ వలసిందిగా గ్రాడ్యుయేట్ ఓటరులకు పంప్లెట్ ఇస్తూ అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు అలాగే మల్కాపురం హైస్కూల్ టీచర్స్ ను శ్రీహరిపురం స్కూల్ టీచర్స్ ను గాజువాక డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్‌ను సెయింట్ జోసెఫ్ స్కూల్ కు వెళ్లి గ్రాడ్యుయేట్స్ అందర్నీ కలిసి మన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి ని పరిచయం చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా మన ప్రియతమ ఎమ్మెల్యే గణబాబు వారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో 61 వ వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి స్థానిక టిడిపి నాయకులు గల్లా చిన్న హెచ్ ఎస్ ఎల్ టిఎన్టియుసి నాయకులు రమణమూర్తి పాల్గొన్నారు

కొత్తకోటలో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - రావికమతం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడటంతో అధికార పార్టీ, తెలుగుదేశం పార్టీ హోరాహోరీగా ప్రచారాలు చేస్తున్నాయి. మండల వైకాపా నాయకులు కంచిపాటి జగన్నాధరావు ఆధ్వర్యంలో మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో తిరిగి మొదటి ప్రధాన్యత ఓటు వైసీపీ అభ్యర్థి సుధాకర్‌కు వేయాలని ప్రచారం చేసారు.అలాగే టీడీపీ నాయకులు రాజాన కొండనాయుడు ఆధ్వర్యంలో కొత్తకోట లో కోట సత్యనారాయణ, వెళ్ళంకి ఈశ్వరరావుతదితరులు హైస్కూల్, సచివాలయ, పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు చీరంజీవిరావు కు వేయాలని కోరారు.

శాసన మండలి ఎన్నికల ఏజంట్లను నియమించండి

విశాలాంధ్ర - పాడేరు : ఈ నెల 13న జరగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టబద్రుల శాసనమండలి ఎన్నికల నియమ నిబంధనలు పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తో నిర్వహించిన సమావేశంలో జెసి మాట్లాడుతూ, శాసనమండలి ఎన్నికల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో 11525 మంది ఓటర్లు ఉన్నారని అందులో 7861 మంది పురుషులు, 3661 స్త్రీ వోటర్లు వున్నారని తెలిపారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ ఎసెట్స్ రికవరీ బ్రాంచ్, 2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి భవనం అప్‌స్టైయిర్స్, కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, కోటి, హైదరాబాద్-500 095

వాహనాల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ఎం/ఎస్. పి మహేందర్ ఎంటర్‌ప్రైజెస్‌కు యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ పి మహేందర్ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన బకాయిలు 23/12/2022 నాటికి రూ. 1,19,77,977/-(ఒక కోటి పంతొమ్మిది లక్షల డెబ్బైఏడు వేల తొమ్మిది వందల డెబ్బైఏడు రూపాయలు మాత్రమే) + 24/12/2022 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులను తిరిగి రాబట్టుటకు ఈ దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు కుదువపెట్టిన/తాకట్టు పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడిన చర ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లుగా షరతు", "ఏది ఉన్నదో అది", "అచ్చట ఏముంటే అది" ప్రాతిపదికపై తేదీ:17/03/2023న విక్రయించెదరని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.
ఈ కింద పట్టికలో పేర్కొన్న రిజర్వు ధర మరియు డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు సొమ్ము ఈ కింద పేర్కొన్నట్లుగా చెల్లించవలెను.
చర ఆస్తుల వివరాలు:

వ సం.	కంపెనీ పేరు, & వాహనం పేరు	మేక్ & మోడల్ సం.	వాహనం సం.	రిజర్వు ధర	ఇఎండి మొత్తం	ప్రాపర్టీ ఐడి
1	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4455	1600000	160000	SBIN 200059738372
2	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4689	1600000	160000	SBIN 200059608894
3	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4779	1600000	160000	SBIN 200059736495

ఇఎండి చివరి తేదీ: 16.03.2023, వేలం తేదీ:17.03.2023; బిడ్ ఇంక్రిమెంట్:రూ.10,000/-; వేలం సమయం: ఉ.11.00 గంటల నుండి సా.4.00 గంటలు.
గమనిక:- 1).జిఎస్‌టి/టిడిఎస్ ఏదైనా వర్తించినట్లయితే విజయవంతమైన బిడ్డర్ భరించవలసి ఉంటుంది.
2) వాహనానికి సంబంధించిన ఏదైనా పన్ను పెండింగ్‌లో ఉంటే విజయవంతమైన బిడ్డర్ భరించాలి.
3) యాజమాన్య హక్కుల బదిలీ కోసం ఆర్‌టిఏ ఖర్చులు విజయవంతమైన బిడ్డర్ భరించాలి.
కాబోరు బిడ్డర్‌లందరూ పై ఆస్తుల ఇ-వేలంలో పాల్గొనడానికి వేలం తేదీకి ముందు https://ibapi.in->Bidders లో రిజిస్ట్రేషన్ లేదా బ్రౌజర్‌పై URL: https://www.mstcecommerce.com/auction home/ibapi/index.jsp ని టైప్ చేయడం ద్వారా తమకు తాము నమోదు చేసుకోవాలి.
నిర్వహించాల్సిన వేలం ప్రక్రియను తెలుసుకోవడానికి "కొనుగోలుదారు గైడ్ కోసం లాగిన్ & రిజిస్ట్రేషన్" విభాగంలో అందించిన వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కొనుగోలుదారులకు సూచించడమైనది.
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://ibapi.in-> లో అందించిన లింక్‌ను చూడండి. వేలం తేదీని టైప్ చేయడం ద్వారా ఆస్తిని శోధించండి, బ్యాంక్‌ని ఎస్బిఐ బ్యాంక్‌గా ఎంచుకోండి , నిబంధనలు మరియు షరతులను అంగీకరించండి మరియు శోధించండి.
మరిన్ని వివరాల కోసం దయచేసి క్రింది అధికారులను సంప్రదించండి:
1)శ్రీ టిఎం జయరాముడు, అధీకృత అధికారి అండ్ చీఫ్ మేనేజర్ -9494431902
2)శ్రీ కె భూషణం, మేనేజర్ 9515115814
3) ఎం/ఎస్ మిత్ర సొల్యూషన్స్, రికవరీ ఏజెంట్స్ ఆమోదం పొందినది- 9502960779
తేదీ: 04.03.2023
ప్రదేశము: హైదరాబాద్
(టిఎం జయరాముడు) అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ ఎసెట్స్ రికవరీ బ్రాంచ్, 2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి భవనం అప్‌స్టైయిర్స్, కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, కోటి, హైదరాబాద్-500 095

వాహనాల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ఎం/ఎస్. సంతోష్ ఎంటర్‌ప్రైజెస్‌కు యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ వై.సంతోష్‌కుమార్ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన బకాయిలు 23/12/2022 నాటికి రూ. 1,12,78,989/-(ఒక కోటి పన్నెండు లక్షల డెబ్బైఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + 24/12/2022 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులను తిరిగి రాబట్టుటకు ఈ దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు కుదువపెట్టిన/తాకట్టు పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడిన చర ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లుగా షరతు", "ఏది ఉన్నదో అది", "అచ్చట ఏముంటే అది" ప్రాతిపదికపై తేదీ:17/03/2023న విక్రయించెదరని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.
ఈ కింద పట్టికలో పేర్కొన్న రిజర్వు ధర మరియు డిపాజిట్ చేయాల్సిన ధరావత్తు సొమ్ము ఈ కింద పేర్కొన్నట్లుగా చెల్లించవలెను.
చర ఆస్తుల వివరాలు:

వ సం.	కంపెనీ పేరు, & వాహనం పేరు	మేక్ & మోడల్ సం.	వాహనం సం.	రిజర్వు ధర	ఇఎండి మొత్తం	ప్రాపర్టీ ఐడి
1	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4699	1600000	160000	SBIN 200059736907
2	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4789	1600000	160000	SBIN 200059739150
3	విజి కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్-EICHER	EICHER PRO6042 S SLEEPER CAB & CHASISS (SS) BSVIGBROWN/WIT-2020	టిఎస్ 08 యుజి 4889	1600000	160000	SBIN 200059737493

ఇఎండి చివరి తేదీ: 16.03.2023, వేలం తేదీ:17.03.2023; బిడ్ ఇంక్రిమెంట్:రూ.10,000/-; వేలం సమయం: ఉ.11.00 గంటల నుండి సా.4.00 గంటలు.
గమనిక:- 1).జిఎస్‌టి/టిడిఎస్ ఏదైనా వర్తించినట్లయితే విజయవంతమైన బిడ్డర్ భరించవలసి ఉంటుంది.
2) వాహనానికి సంబంధించిన ఏదైనా పన్ను పెండింగ్‌లో ఉంటే విజయవంతమైన బిడ్డర్ భరించాలి.
3) యాజమాన్య హక్కుల బదిలీ కోసం ఆర్‌టిఏ ఖర్చులు విజయవంతమైన బిడ్డర్ భరించాలి.
కాబోరు బిడ్డర్‌లందరూ పై ఆస్తుల ఇ-వేలంలో పాల్గొనడానికి వేలం తేదీకి ముందు https://ibapi.in->Bidders లో రిజిస్ట్రేషన్ లేదా బ్రౌజర్‌పై URL: https://www.mstcecommerce.com/auction home/ibapi/index.jsp ని టైప్ చేయడం ద్వారా తమకు తాము నమోదు చేసుకోవాలి.
నిర్వహించాల్సిన వేలం ప్రక్రియను తెలుసుకోవడానికి "కొనుగోలుదారు గైడ్ కోసం లాగిన్ & రిజిస్ట్రేషన్" విభాగంలో అందించిన వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కొనుగోలుదారులకు సూచించడమైనది.
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://ibapi.in-> లో అందించిన లింక్‌ను చూడండి. వేలం తేదీని టైప్ చేయడం ద్వారా ఆస్తిని శోధించండి, బ్యాంక్‌ని ఎస్బిఐ బ్యాంక్‌గా ఎంచుకోండి , నిబంధనలు మరియు షరతులను అంగీకరించండి మరియు శోధించండి.
మరిన్ని వివరాల కోసం దయచేసి క్రింది అధికారులను సంప్రదించండి:
1)శ్రీ టిఎం జయరాముడు, అధీకృత అధికారి అండ్ చీఫ్ మేనేజర్ -9494431902
2)శ్రీ కె భూషణం, మేనేజర్ 9515115814
3) ఎం/ఎస్ మిత్ర సొల్యూషన్స్, రికవరీ ఏజెంట్స్ ఆమోదం పొందినది- 9502960779
తేదీ: 04.03.2023
ప్రదేశము: హైదరాబాద్
(టిఎం జయరాముడు) అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

751వ రోజుకు ఉక్కు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరి రక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 751 వ రోజు రిలే నిరాహార దీక్షలు, టీపీపీ, ఆర్ఇ డి,పిఇఎం స్టోర్స్ విభాగాలకార్మికులు పాల్గొన్న రు. వారి ఉద్దేశించి పోరాట కమిటీ సభ్యులు యూని యన్ నాయకులు వరసాల శ్రీనివాసరావు బొడ్డు పైడిరాజు, ఎన్. రామారావు, సిహెచ్ సన్యాసిరావు, డి శ్రీనివాస్ బి,అప్పారావు మాట్లాడుతూ దేశంలోని కార్మికుల భవిష్యత్తును అంధకారంలో నేడు తున్నారు అన్నారు. విశాఖ ఉక్కు మూడు లక్షల కోట్ల దేశ సంపదను, 30 ఏళ్లుగా లక్షలాది మంది ఉపాధి పొందుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 52 వేల కోట్ల రూపాయలు పన్నుల రూపేనా చెల్లించి దేశానికి సంపదను సృష్టిస్తున్న విశాఖ ఉక్కును 33 వేల కోట్లకు ఆదాని నీకో అంబానీ కో ముట్ట చెప్పాలని కేంద్ర ప్రభుత్వం యోచనలో గత రెండేళ్లుగా కంపెనీని పూర్తిస్థాయిలో నడపకుండా అనేక కృత్రిమ అవరోధాలు సృష్టించి నష్టాల వైపుకు వెళుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సోజ్యం చూస్తూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దెబ్బతీస్తుంటే పట్టించుకోకుండా, విదేశాల నుండి పారిశ్రామిక అభివృద్ధికిలక్షల కోట్లు ఆహ్వాని స్తున్నావని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికి తగునా అన్నారు. విదేశీ పెట్టుబడులు ఆహ్వానించదగ్గవే అయినా పూర్వీకుల త్యాగాలు బలిదానాలు తో సిద్ధించిన లక్షల కోట్ల ఆస్తులను వదులు కోవాల్సిన అవసరం ఉందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అన్నారు. పూర్తిస్థాయి ఉత్పత్తి దిశగా ప్లాంటును నడిపిస్తే నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలు ఇవ్వచ్చున్న సంగతి మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించి విశాఖ ఉక్కు నష్టాలు బారిన నెట్టకుండా ఆపాలని, ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, వేల ఎకరాలు భూములు కోల్పోయి ఏళ్ల తరబడి ఉపాధి కోసంఎదురుచూస్తున్న నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, సొంతగన్నులు కేటాయించాలని, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బకొట్టి మానసిక ధైర్యాన్ని దెబ్బతీస్తున్న యాజమాన్యం పోకడలను నిలువరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా తెలిపారు, ఈ దీక్ష శిబిరంలో విభాగాల నాయకులు మొల్లి వెంకటరమణ కోరి అవతారం. జగ్గారావు మంత్రి గోపి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు,

పారిశ్రామిక ప్రదర్శన సందర్శించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ రెండో రోజైన శనివారం రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఏ.పి. పెవిలియన్ పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. ఏ.పి. నైపుణ్యాభివృద్ధి సంస్థ స్టాల్ ను సందర్శించి సంస్థ కార్యక్రమాలను తెలుసుకున్నారు. సాంస్కృతిక స్టాల్ లో రాష్ట్రంలోని హస్త కళాకృతులు, వాటి మార్కెటింగ్ కోసం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టాల్ లు ఏర్పాటు చేసిన పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులను మంత్రి అభినందించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ స్టాల్ లో ప్రదర్శించిన పలు యుద్ధ హెలికాప్టర్లను పరిశీలించారు. సంస్థ కార్యక్రమాలు, సైనిక దళాల అవసరాల కోసం తమ సంస్థ చేస్తున్న యుద్ధ హెలికాప్టర్ లు తదితర అంశాలను సంస్థ జనరల్ మేనేజర్ అరుణ్ జే సర్కటే మంత్రికి వివరించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ప్రాంతంలో హెచ్.ఏ.ఎల్. ద్వారా ఏదైనా యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం పరిశీలించాలని మంత్రి జి.ఎం.ను కోరారు. కర్నూలు జిల్లాలో హెచ్.ఏ.ఎల్. ద్వారా టెస్ట్ రేంజ్ ఏర్పాటు కానుందని జి.ఎం. చెప్పారు. ఈ సంధర్భంగా మంత్రికి హెచ్.ఏ.ఎల్. సంస్థ తరపున జ్ఞాపికను బహూకరించారు. శ్రీ సిటీ స్టాల్ లో అక్కడ తయారవుతున్న పారిశ్రామిక ఉత్పత్తులపై శ్రీ సిటీ ఎం.డి. రవి సన్నారెడ్డి ఆర్థిక మంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ శ్రీ సిటీ లో ప్రారంభించిన పరిశ్రమల గురించి మంత్రి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ టి. విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

విశాలాంధ్ర - చోడవరం : ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని చోడవరం నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఫారెస్ట్ సెటిల్మెంట్స్) డి.ప్రమీలా గాంధీ అన్నారు. చోడవరం తహశీల్దారు కార్యాలయంలో శనివారం ఎన్నికల రికార్డ్స్ తనిఖీ చేయడానికి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ కార్డు గుర్తింపునకు ఆధార్ అనుసంధానం లో నియోజకవర్గం లో చోడవరం లోనే చాలా తక్కువ నమోదు చేశారు అని తెలిపారు. మండలాల వారీగా చూస్తే ఇప్పటి వరకు రోలుగుంట మండలంలో 41 శాతం, రావికమతం 55 శాతం, బుచ్చయ్యపేట 51 శాతం, చోడవరం 35 శాతం నమోదు అయిందన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో భూముల రెవెన్యూ రీ సర్వే జరుగుతుండడం తో సిబ్బంది కొరత వుందన్నారు. ముందుగా చనిపోయిన వారు, దూర ప్రాంతాల్లో స్థిర పడ్డవారు, పెళ్లి అయి వెళ్లిపోయిన వారు, డబుల్ ఎంట్రీ లను గుర్తిస్తామని చెప్పారు. బూత్ లెవెల్ అధికారులు తమ ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ప్రతీ ఒక్కరూ విడి, విడిగా తమ ఆధార్ కార్డు లేదా పాన్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ తదితరమైన వాటితో తమ స్థానికతను నిరూపించుకుని, ఓటర్ కార్డుకు అనుసంధానం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ రిజిస్టర్ లో సంతకం చేయాలని సూచించారు. అలాగే మండలాల వారీగా ప్రస్తుతం ఓటర్ల సంఖ్య ఇలా వుంది. రోలుగుంట పురుష ఓటర్లు 18,232, మహిళలు - 19,734, రావికమతం మ%శీ%డలంలో పురుషులు - 27283, మహిళలు - 28915, బుచ్చయ్య పేట మండలంలో - పురుషులు - 25049, మహిళలు -బీ26,127, చోడవరం మండలంలో పురుషులు - 34473, మహిళలు - 35879 వున్నట్లు తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ప్రతీ ఒక్కరూ భాద్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.అర్.ఓ. వెంట స్థానిక తహసీల్దార్ ఎల్.తిరుమల బాబు తదితరులు వున్నారు.

శారీరిక వ్యాయామం, ఒత్తిడిని అధిగమిస్తే, విజయం తథ్యం

విశాలాంధ్ర - పద్మనాభం : మండలం కేజీబీవీ స్కూల్ మరియు కాలేజ్ పిల్లలకు నేషనల్ సైన్స్ డే వార్షికోత్సవాలను పురస్కరించుకుని, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో, సంఘ- మండల అధ్యక్షులు రాలి అప్పారావు అధ్యక్షతన. స్థానిక కేజీబీవీ స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు మానసిక ధైర్యం చదువుల ఉత్తీర్ణత పరీక్షలలో విజయం పలు అంశాలలో బాలికల వికాసం కోసం ప్రముఖ న్యూరో సైకియాట్రీ డాక్టర్.జె. రమేష్ అధిగమించే చిట్కాలను తెలిపారు. సైక్లాజికల్ సమస్యలపై, రానున్న రోజుల్లో పరీక్షలు రాసేటప్పుడు టెన్షన్ కి గురికాకుండా, భయపడకుండా , ఏ విధంగా పరీక్షలు వ్రాయాలి మరియు ఏ టైం లో ఎన్ని గంటలు చదవాలి, నిద్రపోవాలి, ఆటలు ఆడాలి, మరియు భోజనపు అలవాట్లను తెలిపారు. చదివేటప్పుడు కొంతమంది పిల్లలకు తలనొప్పి మైగ్రేన్, అధిగమించడం ఎలా పిల్లలకు అర్థమయ్యేటట్లు అవగాహన కల్పించారు డాక్టర్ జె రమేష్. కేజీబీవీ కాలేజ్ అండ్ స్కూల్. ప్రిన్సిపాల్ శ్రీమతి. కె.గ్రేస్ లిల్లీ, మండల ఆర్ఎంపి సెక్రెటరీ ఎం.వీ.రమణ, డాక్టర్. కె.నాయుడు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి మానసిక ధైర్యాన్ని ఇచ్చే, ఇలాంటి తరగతులు పరీక్షలకు ముందు నిర్వహిస్తూ... వారిలో ధైర్యాన్ని పెంచే విధముగా ఆర్ఎంపి వైద్యులు చేస్తున్న కృషిని అభినందిస్తు, వైద్యులు రమేష్ అభినందనలు తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - చోడవరం : మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకులం, చోడవరం లో ఐదవ తరగతి ప్రవేశాలకు 40 సీట్లకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రత్నకుమారి శనివారం మీడియా కు తెలియజేశారు. ప్రతిభ ఆధారంగానే ప్రవేశాలు జరుపుతామని, 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రతిభ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్ష 4వ తరగతి స్థాయిలో ఉంటుందన్నారు. ప్రస్తుత%శీ% విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతూ ఉండాలని, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరంతరాయంగా చదివి ఉండాలన్నారు. బీసీ ఈ బీసీ విద్యార్థులు 1/9/ 2012, 31/08/2014 మధ్య జన్మించి,9 నుంచి 11 సంవత్సరాల వయసు మధ్య వారై ఉండాలి.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1/9/ 2010, 31/8/2014 మధ్య జన్మించి, 9 నుంచి 13 సంవత్సరాల వయస్సు వారై ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షణకుల సంవత్సర ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలకు మించరాదని తెలిపారు. మొత్తం సీట్లలో 74% బీసీ కులాలకు చెందిన విద్యార్థులకే ప్రభుత్వం కేటాయించిందనీ, బీసీఏ విద్యార్థులకు 20%, బీసీబీ విద్యార్థులకు 28%, బీసీసీ విద్యార్థులకు 3%, బిసిడి విద్యార్థులకు 19 %, %ఎెఎవ% విద్యార్థు లకు 4% సీట్లు కేటాయించారు. ఎస్సీ విద్యార్థులకు 15%, ఎస్టీ విద్యార్థులకు 6%, అనాథ విద్యార్థులకు 3% సీట్లు, ఈబీసీ ఇతర కులాల విద్యార్థులకు 2% రిజర్వ్ చేశారని తెలియజేశారు. ప్రవేశాలకు విద్యార్థులు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ పట్టన్‌శెట్టి

విశాలాంధ్ర - అనకాపల్లి : ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఛాంబర్లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 34 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం వారు 13,281 (10732 రెగ్యులర్ 2549 వొకేషనల్) ద్వితీయ సంవత్సరం వారు 16236 (13974 రెగ్యులర్ ం 2262 వొకేషనల్) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని చెప్పారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం గం.9.00 నుండి మధ్యాహ్నం గం.12.00 లో వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలను రెవిన్యూ, పోలీస్, లెక్చరర్ లతో ఏర్పాటుచేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ లు నాలుగు బృందాలుగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. 5 సిట్టింగ్ స్క్వాడ్ లు కూడా తనిఖీలో పాల్గొంటాయి అన్నారు. ప్రతి కేంద్రంవద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చూడాలన్నారు. 4 ఫ్లైయింగ్ స్క్వాడ్లను రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వేస్తున్నట్లు తెలిపారు.అన్ని పరీక్ష కేంద్రలలో సీసీటీవీ లు అమర్చాలని, మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పటిష్టంగా చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఆర్.టి.సి వారు పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. రోలుగుంట, వేములపూడి, కోటవురట్ల, కేడీ పేట,నక్కపల్లి, కే. కోటపాడు మండలాల్లో పరీక్ష కేంద్రాలకు అందుబాటులో ప్రత్యేకంగా బస్సులు వేయాలని సూచించారు. బస్సులు లేక స్టూడెంట్స్ ఇబ్బందులూ పడకూడదని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా, రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఉమా రాణి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుజాత, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ బి.రాధ,జోనల్ కమిషనర్, విద్యుత్ శాఖ ఎస్.ఈ., డిప్యూటీ డి.ఈ.ఓ లు ఆర్.టి.సి డీఎం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెరిట్ డే వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని కనొస్సా ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మెరిట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్పోర్ట్స్, గేమ్స్, ఎడ్యుకేషన్, పాటలు, చిత్ర లేఖనం తదితర అంశాల్లో మెరిట్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి కెఎన్ గాంధీ చేతుల మీదుగా మెమెంటో, ప్రసంసాపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోఫియా మేరి, మేనేజర్ అలెక్సా, పీఈటీ శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా శిబిరం

విశాలాంధ్ర - గోపాలపట్నం : నరవ బెహరా టెక్నికల్ క్యాంపస్‌లో రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, ఆపరేషన్ అండ్ ట్రబుల్ షూటింగ్ అంశాలపై బెహరా ఐటిఐలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం శనివారం దిగ్విజయంగా ముగిసింది. ఈ శిబిరంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ చైతన్య మాట్లాడుతూ ఫ్రిజ్, ఏసీల విడి భాగాలు, వాటి పనితీరు, చిన్న చిన్న సమస్యలను ఇంట్లోనే పరిష్కరించేలా ఈ శిక్షణలో ట్రైనర్ మొహమ్మద్ ఇబ్రహీం ఖలీల్ అర్థమయ్యేలా అవగాహన కల్పించారన్నారు. అలాగే ఖలీల్ మట్లాడుతూ ఉత్తమ స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలను ఉపయోగించడం ద్వారా విద్యుత్ ఆదా, నూతన ఆవిష్కరణ శక్తిని ఎలా పెంపొందించుకోవాలో అన్న అంశాలపై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీలా ప్రసాద్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

విశాలాంధ్ర - జీకేవీధి : గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఈపీడిసిఎల్ ఏఈఈ కె.వెంకటరమణ తెలిపారు. రింతాడ సప్పర్ల 33 కెవి విద్యుత్ లైన్ దిగువనున్న జంగిల్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి దుప్పులవాడ 33 కెవి విద్యుత్‌లో జంగిల్ కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. జీకేవీధి చింతపల్లి మధ్యలో సాంకేతిక సమస్య తలెత్తినా ఈ ప్రాంత ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచిపో తుందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఏబులం వద్ద ఏబి స్విచ్ ఏర్పాటు చేశామన్నారు. దీంతో జీకేవీధి చింతపల్లి 33 కెవి విద్యుత్ లైన్‌లో సాంకేతిక సమస్యతో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఏబి స్విచ్ ఉపయోగించి వెంటనే సరఫరాను పునరుద్దరించవచ్చునన్నారు.

సీతంరాజు సుధాకర్ గారిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - కొమ్మాది : జీవియంసి జోన్2 మధురవాడ 7వ వార్డు 59వ సచివాలయం పరిధిలో చంద్రంపాలెం లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి బలపరిచిన శ్రీ సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని భీమిలి శాసన సభ్యులు ఆదేశాలు మేరకు 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేపట్టడం జరిగింది, ప్రతీ ఓటరుని కలిసి సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధానత ఓటు వేసి అత్యధిక ఓట్లు మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి గారికి గిఫ్ట్‌గా అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైయస్సార్ కాంగ్రెసు నాయకులు పిళ్లా సూరిబాబు, పింద్రి అప్పన్న, చేకూరి రజని, పిళ్లా అప్పన్న, సచివాలయం కన్వీనర్లు జగుపిల్లి నరేష్, పిళ్లా సన్యాసిరావు, పిళ్లా రమణ, నాగోతి శాంతి, పీస భూలక్ష్మి, గృహ సారధులు పిళ్లా వెంకటరమణ, పోతిన కనకారావు, బూరాడ వేణు, డాక్టర్ సూర్యనారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోషకాలు కలిగిన ఆహార అలవాట్లు ఉత్తమం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : సరైన ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పోషకాహారాలను నిత్యం తీసుకోవాలని కాస్మెటాలజిస్ట్, డాక్టర్ గీతిక మిట్టల్ గుప్తా, న్యూట్రిషన్, వెల్‌నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి సూచించారు. ఈ మేరకు జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ రానున్న హెూలీ పండుగలో ఇచ్చే బహుమతుల్లో బాదముల ను భాగం చేయాలన్నారు. సంప్రదాయ రెసిపీలు లేదా స్నాక్స్‌తో కూడా ఆల్మండ్స్ వేడుకలలో భాగంగా అందించవచ్చు అన్నారు. బాదములు ఆరోగ్యపరంగా ఉత్తమమైనవనీ . వీటిలో విటమిన్‌ఈ, ప్రొటీన్, రిబోఫ్లావిన్ , మాంగనీస్, ఫోలేట్ తదితర 15కు పైగా పోషకాలు ఉంటాయనీ చెప్పారు. సంవత్సరాల తరబడి చేసిన శాస్త్రీయ అధ్యయనాలు వెల్లండించే దాని ప్రకారం క్రమం తప్పకుండా బాదములు తింటే గుండె ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం మెరుగుపడటం, మధుమేహం, బరువు నియంత్రించబడటం జరుగుతుందనీ వెల్లడించారు.

సమస్యలు గుర్తింపు లో రామన్న

విశాలాంధ్ర - పాడేరు : జిల్లా లోని అరకు వేలి మండలం మాదల పంచాయతీ చిట్టం గొంది గ్రామంలో వంతాల రామన్న పర్యటించారు. ఆ గ్రామం లో మంచినీటి సమస్య ఒక్కొక్క ఇంటికి కరెంటు కనెక్షన్ కొరకు సుమారుగా 200 మీటర్లు వైర్ కావలసి వస్తుందని అందుకు ఈ గ్రామంలో కరెంటు స్తంభాలు సుమారుగా ఒక ఐదు ఆరు స్తంభలు కావలసి ఉన్నదని తెలిపారు.అలాగే డ్రైనేజ్ సమస్య ఉందని సీసీ రోడ్డు సమస్య ఉందని పై సమస్యల గురించి అధికారులు పట్టించుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరారు.ఈ పర్యటనలో 2024లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు వస్తున్న వంతల రామన్న అలాగే వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కూడా కళ్యాణం నాయకులు కిల్లో కుమారి ఏపీ రాజు కుర్ర మోజేష్ చిట్టంగొంది గ్రామ పెద్దలు అర్జున్ సుగ్రమా అప్పన్న సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లే-అవుట్లలో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - రాంబిల్లి : జగనన్న లేఅవుట్లలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆకివీడు మండలాభివృద్ధి అధికారి కె.ఎస్.కొండల రావు లబ్ధిదారులను కోరారు.శనివారం నాడు మండలంలో దిమిలి, మురకాడ గ్రామాల్లో జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న ఇళ్ళు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించండి

విశాలాంధ్ర - అనకాపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక బైపాస్ రోడ్డు గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేధావులు, ఉద్యోగ సంఘ నేతలు, అందరూ బాగా ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి వ్యక్తి, సామాన్యుడు, అధ్యాపకుడు వేపాడు చిరంజీవి ని బ్యాలెట్ లో రెండు ఎదురుగా 1 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనకాపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలు లో తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ,ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పించాలని నిర్వాసితుల ధర్నా

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం బిసి కాలనీ ప్రజలు పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామ కాలనీని 41.5 కాంటూరు పరిదిలో చేర్చి తమకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తు పార్టీలకతీతంగా శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికాక ముందే, ఏడాది జూలైలో వచ్చిన వరదలకు తమ గ్రామం పూర్తిగా ముంపుకు గురికాకా, తామంతా 15 రోజుల పాటు పునరావాస కేంద్రాల్లో అనేక అవస్తలు పడుతు తలదాచుకున్నామని, ఇటీవల తమ బీసీ కాలనీ గ్రామాన్ని సర్వే చేశారని అలాంటి తమ గ్రామాన్ని 41.5 కాంటూరు పరిదిలోకి చేర్చకపోవటం ఏమిటని బాదితులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం వాస్తవాలు గుర్తించి, తమ గ్రామాన్ని తక్షణం ముంపులో చేర్చి ఆదుకోకుంటే, నిర్వాసితుల మవుతున్న తమకు తీరని అన్యాయం జరిగే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాదితులు తమకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తు, న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తహసీల్దార్ శ్రీధర్ ఆందోళనకారుల వద్దకు చేరుకొని, లబ్దిదారుల వివరాలను పై స్థాయి అధికారులకు తెలిపి మాట్లాడి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళి తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామి ఇవ్వటంతో, బాదితులు ఆందోళన విరమించి తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గూటాల శ్రీనివాస్ రావు, బొర్రా దుర్గారావు, బి.సి.కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీ మాధవ్‌ను గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం లో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆనందపురం జిల్లా పరిషత్ పాఠశాల, వెల్లంకి రవీంద్ర భారతి స్కూల్ లో,పట్టభద్రులైన ఉపాధ్యాయులు, ఓటర్ల తో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పి.వి. ఎన్. మాధవ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా కేంద్ర ప్రభుత్వం సాయం తో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకుకృషి చేశానని ఎమ్మెల్సీగా మరొకసారి అవకాశం ఇస్తే ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం చేస్తాననీ,కేంద్ర ప్రభుత్వం సాయంతో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ కంటుభుక్త రామనాయుడు, బీజేపీ కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు యేలూరు ధర్మవతి, బిజెపి నాయకులు,పి. సాయి రమేష్, పి.చిన్న రావు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గాజువాక : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టూ వీలర్ మెకానిక్ గొల్లపల్లి నాగేశ్వర్ రావు కుటుంబానికి ప్రగతి టూ వీలర్ మెకానిజం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలిచింది.శనివారం మృతుని బార్య నాగమణికి అసోసియేషన్ రూ.45, 200/లను అందజేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి అప్పారి విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ సంఘం సభ్యుల సంక్షేమం తో పాటు ఆపద సమయం లో ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జి.దామోదర్ రావు, ప్రతినిదులు వంగపండు గణేష్, రెడ్డిపెల్లి రాజు, సమ్మిడి పైడిరాజు, బి.శ్రీనివాసరావు, కె.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావు గెలుపునకు కృషి

విశాలాంధ్ర - చీడికాడ : ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలికి పోటీ చేస్తున్న పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవిరావు గెలుపునకు కృషి చేయాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ పరిశీలకులు మాజీమంత్రి గొల్లవిల్లి సూర్యారావు అన్నారు మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులు డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులు చిరంజీవికి ఓటు వేసి గెలిపించాలని కోరారు రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో టీడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీజీ కుమార్ మాజీ యంయల్ఏ గవిరెడ్డి రామానాయుడు నియోజకవర్గనాయకులు పైలా ప్రసాదరావు మాజీ యంపిపి కుచ్చు కళావతి గండి ముసలినాయుడు పోతల చిన్నంనాయుడు తదితరులు పాల్గున్నారు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాధవ్ సతీమణి

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక కుంచమాంబ కోలనీ ప్రాంతంలో ఎన్నిక ఇంచార్జ్ కృష్ణంరాజు ఆద్వర్యంలో ఓటర్లను కలసి ప్రచారం చేసిన ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సతీమణి మాధురి. ఆమె మాట్లాడుతూ మాధవ్ గారికి మరొక అవకాశం కల్పిస్తే ఉత్తరాంధ్రాలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల అభివృద్ధి కేవలం బీజేపి అభ్యర్ధి పీవీఎన్ మాదవ్ వలనే సాధ్యమని అన్నారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శ్రామిక నగర్ ఎన్నిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గూటూరు శంకరరావు రోహిణి పావని లక్ష్మీప్రసన్న రాజేశ్వరి పద్మజ అడపా. శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బలపర్చిన టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలంటూ మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పైడిపాల, బూరుగుపాలెం, తూటి పాల, తాడపాల, పాపయ్యపాలెం, కొండల అగ్రహారం గల పాఠశాలలు సచివాలయాలను సందర్శించి టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తూటిపాల మాజీ సర్పంచ్ గోవింద్, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, జెడ్.గంగవరం సర్పంచ్ వెంకటరమణ, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వామి, తూటిపాల టీడీపీ నాయకులు రమణ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కోసూరు శ్రీను పాల్గొన్నారు.

అసనగిరి రోడ్డుకు రూ.25 లక్షలు

విశాలాంధ్ర - నాతవరం : మండలంలోని అసనగిరి-సుందరకోట రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి రూ.25లక్షల ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేసినట్లు పంచాయతీరాజ్ జేఈ వెంకటేశ్వరమ్మ తెలిపారు. గత ఏడాది జిల్లా కలెక్టర్ అసనగిరి స్వయంగా కలినడకన అధికార బృందంతో కలిసి వెళ్లారు. అక్కడి గిరిజనులు రోడ్డు నిర్మించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీంతో రూ. 25లక్షలు మంజూరు చేశారని జేఈ తెలిపారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - కుర్మన్నపాలెం : 250 కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా ఉన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ ని గెలిపించాలని స్టీల్ సిఐటియు గౌర వాధ్యక్షులు జె అయోధ్యరామ్ అన్నారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ అధ్యక్షతన ప్లాంట్ లోని సి ఎం ఎస్ గాథరింగ్ పాయింట్ వద్ద జరిగిన ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వ హించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు తమ రాజకీయ అవసరాల కోసం పరిమితంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి మద్దతు ఇస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో పోస్కోకు వ్యతిరేకంగా చలో అమరావతి పేరుతో సుమారు 2000 మంది ఉక్కు కార్మికులు ధర్నా నిర్వహించారని. దానిలో స్థానిక శాసన సభ్యులు గాని, స్థానిక శాసనమండలి సభ్యులు గాని పాల్గొనలేదని కానీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నేరుగా అసెంబ్లీ నుంచి విచ్చేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారని ఆయన గుర్తు చేశారు. కనుక స్టీల్ ప్లాంట్ కు కష్టం వస్తే మనతో భుజం భుజం కలిపి ఉద్యమాలతో ప్రభుత్వం పై ఒత్తిడి చేసే అభ్యర్థులను గెలిపించుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యం అని ఆయన పిలుపు నిచ్చారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిస్సిగ్గుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు ధార దత్తం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే విశాఖ ఉక్కు లో ఉత్పత్తులను తగ్గిస్తూ నష్టాలను కట్టబెడుతోందని ఆయన అన్నారు. తక్షణం పూర్తిస్థాయి ఉత్పత్తులను చేయడం కోసం మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస రాజు, స్టీల్ సిఐటియు నాయకులు డి కృష్ణమూర్తి, నీలకంఠం, యు వెంక టేశ్వర్లు, కెవి సత్యనారాయణ, మొ హిద్దిన్, సూర్యనారాయణ, డి సత్యనారాయణ, డిఎస్ఆర్‌సి మూర్తి, వీరాస్వామి, రాజు, శ్రీరామ్ చంద్ర మూర్తి, డి శ్రీనివాసరావు, ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

చిరంజీవిరావును గెలిపిద్దాం

విశాలాంధ్ర - అనంతగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికలో టీడీపీ బలపర్చిన ఎమ్మెల్సీఅభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పినకోట బాలుర ఆశ్రమ పాఠశాల జినభడు బాలికల ఆశ్రమ పాఠశాల లో గల ఉపాధ్యాయులను కలిసి చిరంజీవిరావు కు మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ఉపాధ్యక్షుడు సమర్ధి ధోన్ను క్లస్టర్ ఇంచార్జ్ పెరుమల నిర్మల నాయకులు జపరంగి దేముడు అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు

150 అడుగుల శివలింగానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - అనంతగిరి : ప్రకృతి వైద్యులు రవి వర్మ ఏర్పాటు చేసిన సాంప్రదాయ గ్రామం అనే ప్రదేశంలో 150 అడుగుల శివలింగం ఏర్పాటుకు ఆయన చర్యలు చేపట్టారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి రోజా పాల్గొని శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకంగా అరకు మరింత అభివృద్ధి చెందబోతుందని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ నీలవేణి సర్పంచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

150 అడుగుల శివలింగానికి శంకుస్థాపన

మండలంలో గల గుమ్మకోట పంచాయతీ దొండలవలస గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పర్యటకశాఖ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కళ్యాణి వైకాపా నాయకులు వినయ్ గంగాధర్ స్వామి ఆనంద్ సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు గుంతల్లో మట్టితో మాసికలు

మట్టి తడిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం.

విశాలాంధ్ర - చింతపల్లి : గతంలో ఎన్నడూ లేనివిధంగా రహదారులు భవనముల శాఖ నూతన విధానాలకు శ్రీకారం చుట్టింది. ప్రధాన రహదారుల్లోని తారు రోడ్డు లో ఏర్పడిన గుంతలు పూడ్చేందుకు మునుపెన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో మట్టితో మాసికలేసి వారి పనితనాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. తాత్కాలికంగా ప్రమాదాలు నివారించేందుకు గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం మంచిదే అయినప్పటికీ మట్టితో పూడ్చడం పలు విమర్శలకు తావిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - మాల్కాపురం : విశాఖ జిల్లా పారిశ్రామిక్ ప్రాంతం పరిధి మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం శనివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెదగంట్యాడ ఐటీఐకి చెందిన ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. మల్కాపురం వైపు నుండి సింధియా వైపు వెళ్తుండగా ఈ ఎస్ ఐ హాస్పిటల్ సమీపంలో ఆటో యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో ద్విచక్ర వాహనం ప్రయాణిస్తున్న యువకులు ఆటోని ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు ఒకరి స్వల్ప గాయం పాలవడంతో స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్ లో ప్రధాన చిప్ నిర్వహించి అనంతరం నగరంలోని కేజీహెచ్ కు తరలించారు మల్కాపురం పోలీసులు తెలిపారు ముగ్గురు యువకులు శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన కౌశిక్, మోహన్ ,నాగేంద్ర గుర్తించినట్టు పోలీసులు నిర్ధారించగా ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించండి

విశాలాంధ్ర - మాకవరపాలెం : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించాలని మాకవరపాలెం మండలం జి.కోడూరు, నగరం తూటిపాల గ్రామాల్లో శనివారం సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి, దళిత సంఘం నాయకులు కేదారి మల్లేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై, నిరుద్యోగులు సమస్యలు, కార్మిక సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించేందుకు రమాప్రభకు అవకాశం కల్పించాలన్నారు. కావున పట్టభద్రులందరూ రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.

విశాఖ నుంచి విజయవాడకు తిరుగుపయనమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ జిల్లాలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ 2023 కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఈరోజు మధ్యాహ్నం 1.10 నిముషాలకు (శనివారం)ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.రాష్ట్ర మంత్రులు విడదల రజని, బూడి ముత్యాల నాయుడు, తితిదే చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సత్యవతి, శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర రెడ్డి, తదితరులు ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు పలికారు.

మాదిరెడ్డి గణపతి రెడ్డి విగ్రహావిష్కరణ

ఎటపాక : ఎటపాక మండలం వెంకటరెడ్డిపేట వాస్తవ్యులు రిటైర్డ్ తహసీల్దార్ అమరజీవి మాదిరెడ్డి గణపతి రెడ్డి విగ్రహావిష్కరణ శనివారం వెంకట రెడ్డి పేట దేవస్థానం లో ఏర్పాటు చేశారు. ఆయన వంశస్తులు కుటుంబీకులు పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి రావు రిటైర్డ్ తహసీల్దార్ గా ఉంటూ 1930లో వెంకట రెడ్డిపేటలో వేంకటేశ్వరుని ఆలయాన్ని నిర్మించారని తరువాత తన వంశీలు ఆలయ అభివృద్ధి చేసుకుంటూ అనవతి వస్తుందని కుటుంబీకులు తెలిపారు. మాదిరెడ్డి కుటుంబికులు పాల్గొన్నారు.

సమ్మిట్‌లో ముఖ్యమంత్రిని కలిసిన కో-జెడ్‌పిటిసి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : వైజాగ్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కో-జెడ్‌పిటిసి నర్మాల కుమార్ మర్యాద పూర్వకముగా కలిసారు. ఈ సందర్భంగా కుమార్ తమ ప్రియతమ నాయకులను కలవడం ఆనందదాయకంగా ఉందన్నారు.

సాయి విద్యాలయం వార్షికోత్సవంలో కార్పొరేటర్ సేనాపతి

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు పులగాలి పాలెంలో గల శ్రీ సాయి విద్యాలయం 8వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలతో అలరించారు. స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు అవగడ్డ అప్పలనాయుడు, డాక్టర్. అవగడ్డ జ్యోతి, డాక్టర్ శెట్టి బుజ్జమ్మ, ప్రిన్సిపల్ కే. సాయి లక్ష్మి, కిషోర్, రమణ, ఉపా ద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం, కేసు నమోదు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శనివారం నాడు అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న నక్కపల్లి మండలం జానకయ్యపేట కి చెందిన వ్యక్తిని పట్టుకుని అతని వద్దనున్న 15మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి,రిమాండ్ కి తరలించినట్లు టౌన్ ఎస్సై కె.పాపినాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకముగా మద్యం తరలించినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

డాక్టర్ వేపాడ చిరంజీవి ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పోటీదారు డాక్టర్ వేపాడ చిరంజీవి ని ఆశీర్వదించి గెలిపించాలని 75 వార్డు లో ఉన్నా మొల్లి వానిపాలెం ,పాతా అయ్యాన్నపాలెం, నేలపాడు గ్రామాల్లో తిరిగారు. డాక్టర్ వేపాడ చిరంజీవి గారూ "మానవసేవే మాధవసేవ అన్నా పెద్దల సూక్తి ని అనుసరించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని అర్థ శాస్త్రం పై అనేక పుస్తకాలు రాసారు అని -19 లో భార్య తోకలిసి స్వగ్రామంలో 1300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపినీ చేసారు అని ఇంటింటి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి, నమ్మి అప్పారావు, నామాల పెంటయ్య, దొమ్మేటి పెరుమాళ్లు,బొగ్గు రాజు,మొల్లి రమణ, రామునాయుడు, ఉరుకూరి రమణ,గోంధేసి రమణా రెడ్డిపాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలోని మాకవర పాలెం, రామన్నపాలెం పంచాయతీలలో గేదెలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణకుకి టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సంహార్ధక శాఖ సహాయ సంచాలకులు సింహాద్ర అప్పడు, మాకవరపాలెం పశు వైద్యాధికారి రామ్మోహనరావు ఉన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి తోడ్పాటును అందించండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఎడ్యునెట్ ఫౌండేషన్ గవర్న మెంట్ రిలేషన్స్-పార్ట్నర్‌షిప్స్ విభాగాధిపతి నిధి జైన్ సందర్శించారు. శనివారం ఉదయం ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ సమక్షంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విభిన్న రంగాలలో బోధన, పరిశోధన, స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలను అభివృద్ధి చేస్తున్న విధానం వీసీ స్వయంగా వివరించారు. ఈ ప్రక్రియలో ఏయూకు సహకారం అందించాలని కోరారు. సంస్థ సామాజిక బాధ్యతగా ఏయూలో మౌళిక వసతుల కల్పనలో తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఏయూ తరపున నిధిజైన్‌ను సత్కరించారు.

సింహాద్రిలో జాతీయ భద్రతా దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ : జాతీయ 52వ భద్రత దినోత్సవాన్ని సింహాద్రి ధర్మల్ విద్యుత్ కేంద్రం(ఎన్టీపీసీ)లో శనివారం నిర్వహించారు. సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ ఎస్.కె సిన్హా పతాకాన్ని ఆవిష్కరించి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా దీపాంజలి నగర్ టౌన్‌షిప్‌లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, టౌన్‌షిప్ నివాసితులతో సేఫ్టీ వాక్ నిర్వహించారు. జీజీఎం ఎస్ కె సిన్హా భద్రతా ప్రతిజ్ఞ తెలుగు, హిందీ భాషలలో చేయించారు. అలాగే సేఫ్టీ పార్కు సింహాద్రి ప్లాంట్‌లో సేఫ్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సింహాద్రి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్న సమావేశంలో భద్రత సందేశాన్ని ఇచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈ సంవత్సరం థీమ్ అయిన "మా లక్ష్యం ప్రమాద శూన్యం" ఎలా సాధించాలో మార్గనిర్దేశం చేశారు. జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యాలను వివరించారు. భద్రతా సంస్కృతిని ప్రోత్సహించాలని భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో ఒకే విధమైన సిలబస్

విశాలాంధ్ర - మారేడుమిల్లి : రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో ఒకే విధమైన సిలబస్ ప్రవేశపెట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పేర్కొ న్నారు, శనివారం మారేడుమిల్లి మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూల్. కస్తూరిబా బాలికలస్కూలు. పందిరి మామిడి కోట మండల పరిషత్ పాఠశాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్. వారితోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఆగస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా మారేడుమిల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ను పరిశీలించారు ఈ హైస్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆరా తీశారు. ఏజెన్సీలోని విద్యార్థులకు నష్టం జరగకుండా విద్య అభివృద్ధి చేసే బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని కార్యదర్శి పేర్కొన్నారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలకు ఐటీడీఏ సింగల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా పనిచేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు అభివృద్ధి చేసే బాధ్యత వివిధ శాఖల అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని స్కూల్లకు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పరివేక్షించలని అన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వారి వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్. రంపచోడవరం ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ శారదా దేవి జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ సూపరెంట్ ఆఫ్ ఇంజినీర్ నరసింహమూర్తి. జిసిడిఓ సూర్య కుమారి. డి వి ఇ ఓ యస్. బెన్న స్వామి ఎడబ్ల్యుఓ రామ తులసి. మండల విద్యాశాఖ అధికారులు తాతబ్బాయి దొర. మడకం సత్యనారాయణ దొర. ఏపీఇ డబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ. మారేడుమిల్లి ప్రధానోపాధ్యాయులు బి.ఎస్‌కుమార్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సందర్భంగా జిల్లాలో కొన్ని పర్యటక ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రుషికొండ బీచ్ పర్యటక కేంద్ర వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. సుమారుగా 55 మందికి వైద్య సదుపాయాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, పిఎస్ హెచ్ కృష్ణవేణి, సిహెచ్‌ఓలు కె. లావణ్య, బి. జస్వంత్ పర్యటక జాయింట మేనేజర్ వెంకటేశ్వర్లు ఎం. వెంకటేష్ పాల్గొన్నారు.

సత్యవరంలో ఘనంగా గౌరీ శంకరుల మహోత్సవం

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : మండలంలోని సత్యవరం గ్రామంలో శ్రీగౌరీశంకరుల మహోత్సవం ఘనంగా జరిగింది. పలు గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో గౌరీ శంకరులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూ రావు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, జనసేన నాయకులు గెద్దం బుజ్జి తదితరులు గౌరీ శంకరులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

లిక్విడేటర్ నియమకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - అనకాపల్లి : తుమ్మ పాల షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న లిక్విడేటర్ నియమకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన టీం ఆధ్వర్యంలో శనివారం షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన నిర్వహించారు. ఆందోళన, ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ 13,500 మంది రైతులు షేర్ హెూల్డర్స్ గా ఉన్నటువంటి ఈ కర్మగారాన్ని రైతుల సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించారు, గతంలో రైతులు తమ భార్యల మెడలో పుస్తెలు కూడా తాకట్టు పెట్టి షేర్ ధనాన్ని కూడగడితే ఈరోజు రైతులకు కనీసం సంప్రదించకుండా ఒంటెద్దు పోకడలతో ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు, 2019 ఎన్నికల ప్రచారంలో ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అనేకమార్లు షుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణ మాతోనే సాధ్యమని చెప్పి ఈరోజు 2019లో అధికారం చేపట్టిన వెంటనే ఈ ఫ్యాక్టరీ లిక్విడైజేషన్ చేయడం కోసం పావులు కదపడమే కాకుండా ఇంతటి దారుణానికి ఒడిగట్టారని రాబోయే రోజుల్లో కచ్చితంగా వీళ్ళకి బుద్ధి చెప్తామని అన్నారు ఒకపక్క సహకార రంగంలో ఉన్నటువంటి ఈ పరిశ్రమలు మూసేస్తూ ఇంకోపక్క పరిశ్రమలు పెట్టుబడులు అంటూ వందల కోట్ల రూపాయలతో సదస్సులు నిర్వహించడం దండగ అన్నారు. అనకాపల్లి ప్రాంతంలో ఉన్నటువంటి ఏకైక పరిశ్రమ సహకార రంగంలో నడుస్తున్నటువంటి ఈ పరిశ్రమని కాపాడుకునేందుకు ఎంత పెద్ద ఉద్యమాన్ని అయినా నిర్మిస్తామని కావాలనే ఈ ఫ్యాక్టరీని నష్టాల్లో కూరుకు పోయేటట్టుగా చేసి దివాలా సంస్థగా తయారు చేసింది అధికారులే అని స్పష్టం చేశారు, 2018 19 సంవత్సరంలో గానుఘాట్ లో ఉన్నటువంటి ఈ పరిశ్రమని 2019లోనే నాన్ ప్రాసెసింగ్ యూనిట్ గా పరిగణిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపారని ఇవన్నీ ఎవరి అండతోచేశారని ప్రశ్నించారు. 600 కోట్ల రూపాయలు ఆస్తులు ఉన్నటువంటి ఈ ఫ్యాక్టరీ భూములపై ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తుల కన్ను పడిందని అందులో భాగంగానే ఫ్యాక్టరీని అమ్ముకు తినాలని చూస్తున్నారని కానీ ఈ ఫ్యాక్టరీ రైతులది తప్ప ప్రభుత్వాన్ని కాదని ఎవడు అబ్బ సొత్తు కాదని స్పష్టం చేశారు, ప్రభుత్వానికి డబ్బే కావాలి అనుకుంటే రైతులు దానంగా పెట్టి కాపాడుకున్నటువంటి ఈ ఫ్యాక్టరీని మరొక మారు ప్రభుత్వం తాలూకా అప్పు తీర్చి సహకార రంగంలోనే కొనసాగించే విధంగా లేదా రైతుల ఫ్యాక్టరీని నడుపుకునే విధంగా మేము ముందడుగు వేయడానికి కూడా సిద్ధంగానే ఉన్నామని ప్రభుత్వం ఇంకొకసారి పునర్ ఆలోచించి లిక్విడేటర్ నియామకాన్ని వెనక్కి తీసుకోకపోయినట్లయితే అఖిలపక్ష రాజకీయ పార్టీలు ,అన్ని ప్రజాసంఘాలతో కలిపి అనకాపల్లిలో భారీ స్థాయిలో ఉద్యమాన్ని నిర్వహిస్తామని నేతలందరూ గంటాపరంగా చెప్పారు, ఈ లిక్విడేటర్ నిర్ణయాన్ని ఫ్యాక్టరీ అమ్మాలని ప్రభుత్వం చేసినటువంటి కుట్రపూరితమైన జీవోలని పరిగణిస్తూ నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే స్థానిక ఎమ్మెల్యే , మంత్రి గుడివాడ అమర్నాథ్ తన చేతకాని వైఖరిని ఒప్పుకుంటూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు విల్లూరి పైడా రావు, జనసేన పార్టీ నాయకులు శ్రీరామదాసు గోవింద్, దూలం గోపి,మల్ల శ్రీను, తాడి రామకృష్ణ, కేఎస్ఆర్ , అప్పికొండ గణేష్, ప్రజా రాజకీయ వేదిక అధ్యక్షులు కనిశెట్టి సురేష్ బాబు, కోన దుర్గ, దామోదర్,పవన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - నర్సీపట్నం : ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుంటే కొంతమంది పనితీరు వల్ల పథకాలు నిర్వీర్యం అవుతున్నాయని ఇలా అయితే ఎలా అంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ జయ మాధవి అంగన్వాడీ టీచర్లపై మండిపడ్డారు. శనివారం వేములపూడి శివారు గ్రామాలైన మెట్టపాలెం, అమలాపురం గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మెట్టపాలెం గ్రామంలో అంగన్వాడి టీచర్ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు .అక్కడ ఆయా మాత్రమే ఉండటంతో పిల్లలకి ఏం పెట్టారు ఆహారం మెనూ ఏ విధంగా అమలు చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు ప్రతిరోజు ఆహారం ఏ విధంగా అమలు చేస్తున్నారు ఆ రికార్డులు చూపించాలని కోరగా టీచర్ అందుబాటులో లేకపోవడంతో మండిపడ్డారు.

అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఏఓబీ జోన్ వ్యాప్తంగా జరుపుకుందాం!

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల

విశాలాంధ్ర - జిమాదుగుల : అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఏఓబీ జోన్ వ్యాప్తంగా గ్రామ గ్రామాన జరుపుకుందమని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట శనివారం ఒక లేఖ విడుదల చేశారు. మావోయిస్టులు. ఆ లేఖలో సారాంశం ఈ విధంగా ఉంది. మార్చి 8ని శ్రామిక మహిళలు 'అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం'గా జరుపుకుంటున్నారు. ఆ సందర్భంగా మహిళలపై కొనసాగుతున్న, భూస్వామ్య, కుల, తెగ, పెట్టుబడిదారీ, పితృస్వామ్య అణచివేతను సమీక్షిస్తూ, సమాజంలో మహిళల సమానత్వం కోసం చేపట్టవలసిన వర్తమాన పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకుంటున్నారు. ఈ పోరాట దినాన జరిగే సభలు, సమావేశాలు, ఊరేగింపులను ప్రభుత్వం తమ సాయుధ పోలీసుల ద్వారా అడ్డుకుంటూనే, ఇంకొకవైపు దోపిడీవర్గ పాలక ప్రభుత్వాలు, పార్టీలు ఈ మహిళా పోరాటదిన స్ఫూర్తిని దెబ్బతీస్తూ మార్చి 8న మహిళలకు ముగ్గులు, వంటలు, అందాల పోటీలు నిర్వహిస్తూ బహుమతులు ప్రధానం చేస్తున్నారు. వీరు మహిళలను మనుధర్మ సూత్రాలకు అనుగుణంగా, పురుషుని సేవకురాలిగా ఉంచాలని కుట్ర చేస్తున్నారు. నేడు సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సకల సమస్యలకు కారణమైన ఈ ప్రభుత్వాలు చేపట్టే మహిళా దినోత్సవాలను పూర్తిగా బహిష్కరించండి. మార్క్స్ మహోపాధ్యాయులు అన్నట్లుగా "స్త్రీకి సమాజంలో ఉన్న స్థానాన్ని బట్టే సమాజం ఏ మేరకు పురోగమించింది" అనేది చూడాల్సి ఉంటుంది. నేడు మన దేశంలో ప్రతినిత్యం మహిళలు లైంగిక దాడులకూ, వేధింపులకూ, అత్యాచారాలకూ, అవమానాలకూ, హత్యలకూ, ప్రేమోన్మాద దాడులకూ, కుటుంబ హింసకూ, రాజ్యహింసకు గురికాని చోటు లేదంటే అతిశయోక్తి కాదు. ఇందులో ప్రధానంగా దళిత, ఆదివాసీ, పేద మహిళలు ఇలాంటి దాడులకు గురౌతున్నారు. చట్టాలు, న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ ద్వారా మహిళలకు ఎక్కడా రక్షణ, న్యాయం లభించింది లేదు. భూస్వామ్యం, తెగ, పితృస్వామ్యానికి, పెట్టుబడిదారీ విషసంస్కృతి తోడై, ఆధునికత, స్వేచ్ఛ పేరుతో యువతీ, యువకులలో విశృంఖలత్వం వెర్రితలలు వేస్తున్నది. దీనిని పాలకవర్గాలు పెంచిపోషిస్తూ, వారు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల నుండి పక్కదారి పట్టిస్తున్నాయి. మహిళా సమానత్వం, సాధికారత, హక్కుల గురించి నిత్యం మాట్లాడే ప్రభుత్వాలు 'బేటీ పడావో-బేటీ బచావో' అంటూ గాండ్రించే మోదీ, బీజేపీ పాలిత రాష్ట్రాలైన మహారాష్ట్రలో 3.2 లక్షలు, గుజరాత్లో 2.3 లక్షల మంది కుటుంబ పోషణ కోసం మరో ప్రత్యామ్నాయం లేక, వ్యభిచార వృత్తిలో శరీరాలను అమ్ముకుంటూ జీవించడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాయి. బ్రాహ్మణీయ. హిందుత్వ మతోన్మాదులు 'లవ్ జిహాద్' పేరుతో కులాంతర, మతాంతర ప్రేమికులపై, ప్రేమ వివాహాలపై మూకదాడులకు పాల్పడుతున్నారు. పరువు హత్యలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. హిజాబ్ పేరుతో ముస్లీం మత మైనారిటీలపైన హిందూ మతోన్మాదులు దాడులకు దిగుతునన్నారు. పోరాడే మహిళలపై రాజ్యహింసలో భాగంగా దాడులు, అక్రమ అరెస్టులు, సాయుధ బలగాలతో అత్యాచారాలు, హత్యలను ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. సీఏఏకు వ్యతిరేకంగా ఢిల్లీలోని శహనాబాద్లో ఆందోళనలో ముందువరుసన నిలిచిన మహిళలపై అత్యంత అమానవీయమైన దాడులను చేసి, అరెస్టులకు పాల్పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ జిల్లా, జి.మాడుగుల మండలం, వాకపల్లి గ్రామంపై 2008లో నరహంతక గ్రేహౌండ్స్ బలగాలు దాడి చేసి, 11 మంది ఆదివాసీ మహిళలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. 2009లో ముంచింగిపుట్ మండలం. బల్లుగూడ గ్రామంపై దాడి చేసి, నలుగురు ఆదివాసీ మహిళలపై అత్యాచారం చేసారు. ఈ సంఘటనలపై దేశవ్యాప్తంగా ఆదివాసీలు, మహిళలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు ఆందోళనలు చేసారు. న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించారు. 15 సంవత్సరాలు గడిచిపోయినా నేటికీ విచారణ జరిపి దోషులను శిక్షించిన దాఖలాలు లేవు. 2019లో ఒడిశా రాష్ట్రంలోని కొరాపుట్ జిల్లా, కుందిలి వద్ద మైనర్ బాలిక అయిన దళిత విద్యార్థినిపై సాయుధ బలగాలు సామూహికంగా అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిపై కూడా పెద్ద ఎత్తున ప్రజాందోళన జరిగాయి. బాధిత మైనర్ బాలికకు న్యాయం జరగకపోగా, చివరికి ఆ మైనర్ బాలిక పోలీసుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఈ మధ్య గుజరాత్లో బిల్కిస్బను సామూహిక అత్యాచారం, అనేక మంది హత్యలకు కారకులైన హిందూమతోన్మాద దోషులను గుజరాత్ ప్రభుత్వం 'సత్ప్రవర్తన' కలిగిన ఖైదీలుగా ప్రకటించి విడుదల చేసింది. వారిని జైలు భయట గొప్పగా సన్మానించి, పూలమాలలు వేసి, ఊరేగింపుతో స్వాగతించి తెచ్చింది. వీటి ద్వారా ఈ ప్రభుత్వాలు, పోలీసులు, న్యాయస్థానాలలో మహిళలకు రక్షణ, హక్కులు, న్యాయం, సమానత్వం లభించవని మరోమారు రుజువయ్యింది.

"ఆకాశంలో సగం పోరాటంలో సగం" అంటూ వర్గ సమాజ విముక్తితోనే మహిళా విముక్తి ముడిపడి ఉందని విప్లవోద్యమంలో భాగమై, రాజ్యంచేత హత్యలకు గురై ధృవతారలైన మన మహిళా అమరులు చూపిన మార్గమే మనకు అనుసరణీయమైనది. నేడు సమాజంలో మహిళలపై అమలు జరుగుతున్న అన్ని రకాల అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడుతూ అన్ని రంగాలలో మహిళల సమానత్వం కోసం పోరాడుదామనీ, ముఖ్యంగా నేడు అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్-బీజేపీ మోదీ ప్రభుత్వం మహిళలపై అమలు జరుపుతున్న బ్రాహ్మణీయ, హిందుత్వ, పితృస్వామ్యాన్ని అన్ని రూపాలలో ప్రతిఘటిస్తూ పోరాడుదామని ప్రతిన బూనుతూ ఏఓబీ జోన్లోని గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపాలని పిలుపునిస్తున్నామని ఆ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు.